ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

'అందెశ్రీ' అశు కవిత్వంలో 'మానవత్వం' – పరిశీలన

Dr.K.Laksmi Narayana
Lecturer in Telugu, K.T.S.Govt. Degree College, Rayadurg,
Anantapuramu Dist., AndhraPradesh

ఉపోద్ఘాతం

ప్రజాకవి, ప్రకృతి కవి అందెశ్రీ (అందె ఎల్లయ్య) అశు కవిత్వం, పాట, మాటలలో మానవత్వం ప్రధాన ఇతివృత్తం. ఆయన సాహిత్యం కేవలం అక్షరాల సమాహారం కాదు, పల్లెటూరి మట్టి పరిమళం, సామాన్యుడి ఆవేదన, మానవీయ విలువల ప్రతిబింబం. గొప్పకవులలో అందె శ్రీ ఒకరు. ప్రజాకవిగా, ప్రకృతి కవిగా సుప్రసిద్ధులైన అందెశ్రీ, జనగాం దగ్గరలోని రేబర్తి అనే గ్రామంలో 1961 జులై 18 న జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లయ్య. తెలుగు భాష, సాహిత్యంపై అందెశ్రీ కి ఉన్న ప్రేమతో పాటు, తన ప్రత్యేకమైన శైలి, ఆయన్ను ప్రజాకవిగా నిలబెట్టింది. సుప్రసిద్ధులైన అందెశ్రీ (అందె ఎల్లయ్య) అశు కవిత్వంలో 'మానవత్వం' ఒక ప్రధాన అంతర్లీన సూత్రంగా కనిపిస్తుంది. అక్షరం ముక్క రాని గొడ్ల కాపరి స్థాయి నుండి డాక్టరేట్ పొందే స్థాయికి ఎదిగిన ఆయన ప్రయాణమే ఒక గొప్ప మానవతా పాఠం. సాహిత్యంలో వశీకరణ శక్తిని నింపుకొన్న ప్రక్రియ పాట. రాతి హృదయాల్లోనూ చివుళ్లను మొలిపించగల స్పర్శ పాటలో దాగుంది. అది భూప్రకంపనలను మించిన స్పందనల్ని సృష్టిస్తుంది. అందెశ్రీ అటువంటి పాటల సృష్టికర్త. ఈ వ్యాసం ద్వారా ప్రజాకవి అందెశ్రీ అశు కవిత్వాన్ని, పాటలను, సినీ గేయాలను ముఖ్యంగా 'మాయమై పోతున్నడమ్మ మనిషన్న వాడు'' వంటి అశు కవిత్వం, సవివరంగా విశ్లేషించడం ఈ పత్ర లక్ష్యం.

కీలకపదాలు: ప్రకృతి కవి , తెలంగాణ, అశుకవిత్వం , మట్టి పరిమళం, మాయమై పోతున్నడమ్మ మనిషన్న వాడు.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

పరిచయం:

తెలుగు సాహిత్యంలో అశు కవిత్వానికి ప్రత్యేక స్థానం ఉంది. ఆ కవిత్వం ద్వారా సమాజంలోని సత్యాలను, విలువలను తక్షణ స్పందనగా వ్యక్తపరచగలిగిన కవుల్లో **అందెశ్రీ** ఒక ప్రముఖుడు. ఆయన అశు కవిత్వంలో మనసును కదిలించే భావాలు, సామాజిక బాధ్యత, మానవత్వపు విలువలు స్పష్టంగా కనిపిస్తాయి. ముఖ్యంగా "**మాయమై పోతున్నడమ్మ మనిషన్న వాడు"** అనే భావప్రకటనలో నేటి సమాజంలో మానవత్వం ఎలా కనుమరుగైపోతుందో హృదయవేదనతో వ్యక్తమవుతుంది.

మానవత్వం – అర్థం మరియు ప్రాముఖ్యత

మానవత్వం అనేది కేవలం మనిషిగా పుట్టడమే కాదు; ఇతరుల పట్ల దయ, కరుణ, సహానుభూతి, పరస్పర గౌరవం వంటి విలువలను కలిగి ఉండడం. సమాజం నిలబడే ప్రధాన స్తంభం మానవత్వమే. అయితే ఆధునిక యుగంలో స్వార్థం, పోటీ, వ్యక్తిగత ప్రయోజనాలు పెరగడంతో ఈ విలువలు తగ్గిపోతున్నాయి.

అందెశ్రీ అశు కవిత్వంలోని మానవత్వ దృక్పథం

అందెశ్రీ తన అశు కవిత్వంలో సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అసమానతలు, మనుషుల మధ్య పెరుగుతున్న దూరాన్ని చాలా స్పష్టంగా చూపిస్తారు. "**మాయమై పోతున్నడమ్మ మనిషన్న వాడు"** అనే పాదంలో ఆయన ఒక ప్రశ్నను లేవనెత్తుతారు .మనిషి ఇంకా మనిషిగానే ఉన్నాడా? లేక తనలోని మానవత్వాన్ని కోల్పోయి యంత్రంలా మారిపోయాడా?

ఈ మాయమై పోతున్నడమ్మ మనిషన్న వాడు" పాట లో :

మనిషి విలువలు తగ్గిపోవడం,

ప్రేమ, దయ వంటి భావాలు కనుమరుగవడం,

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

డబ్బు, అధికారాల పట్ల అధిక ఆకర్షణ,

సంబంధాల లోపం వంటి అంశాలు ప్రతిబింబిస్తాయి.

సమకాలీన సమాజంపై విమర్శ

అందెశ్రీ కవిత్వం కేవలం భావవ్యక్తీకరణ మాత్రమే కాదు; అది సమాజంపై ఒక గంభీర విమర్శ. నేటి ప్రపంచంలో మనుషులు సాంకేతికతకు దగ్గరవుతూనే, మనుషుల మధ్య భావోద్వేగ దూరం పెరుగుతోంది. పక్కవాడి బాధను పట్టించుకోకుండా, స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే జీవించడం సాధారణమైపోయింది. ఈ పరిస్థితిని ఆయన తన అశు కవిత్వంలో బాధతో వ్యక్తపరుస్తారు.

మానవత్వం పునరుద్ధరణ అవసరం

అందెశ్రీ సందేశం స్పష్టంగా ఒక హెచ్చరికగా ఉంటుంది.మానవత్వం లేకపోతే సమాజం నిలబడదు. కాబట్టి ప్రతి వ్యక్తి తనలోని మానవ విలువలను గుర్తించాలి. దయ, ప్రేమ, సహానుభూతి వంటి గుణాలను పెంపొందించుకోవాలి. అప్పుడే "మనిషన్న వాడు" అనే పదానికి నిజమైన అర్థం వస్తుంది.

అడవులు, నదీనదాలు, ఎడారులు, కొండలు, గుట్టలు, అగ్ని పర్వతాలను తన ఎద మీద రక్షణగా నిలుపుకుంటుంది. అలాంటి అగ్ని పర్వతాలలో నడిచే ఆగ్నిపర్వతం అందెశ్రీ. సమస్త లోకాన్ని సైనికుడై చుడుతూ కవిత్వ కవాతు చేస్తున్నవాడు. అగ్ని పర్వతం చూడడానికి బుద్ధిగా, ఒద్దికగా అనిపించినా కాలక్రమ ధ్వంసం, కాల గర్భిత హింసను భరించి, భరించి కడకు సహించలేక బద్ధలవుతుంది. అందెశ్రీ పాట, కవిత్వం కూడా అంతే.
పల్లె ఊసునూ, ప్రకృతి ఆత్మను, మనిషి స్థితిగతినీ అక్షరాలుగా పేర్చి, కవిత్వంగా మలిచిన శిల్పి అందెశ్రీ. అందెశ్రీ పాఠశాలకు వెళ్లి పుస్తక పాఠాలు నేర్చుకోలేదు .ప్రకృతి ఒడిలో జీవిత పాఠాలు నేర్చుకున్నారు. ఆ పాఠాలనే పాటలుగా మలిచి కోట్లాది ప్రజల హృదయాలలో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారు. చే కలం అయ్యారు. గొర్ల కాపరిగా, భవన కార్మికుడిగా పని చేసిన అందెశ్రీ,

సామాన్యుల కష్టాన్ని వినిపించే కలం అయ్యారు. ప్రకృతి గురించి, ప్రజల గురించి ఎన్నో గొప్ప పాటలు రచించారు. పాల బుగ్గల జీతగాడుగా ఉన్న కాలంనుంచే ఆయన మెదడును ప్రజా ఉద్యమ గాలి ఆవహించింది. తనకు తెలియకుండానే ఉద్యమాలను చదువుకున్నడు, ఆకళింపు చేసుకున్నడు. ఏనాడూ కన్న ప్రేమకు, కలం ప్రేమకు నోచుకున్నోడు కాదు. ఆ బాధలు మర్చిపోవడానికి, పద్య శరణుజొచ్చాడు అందెశ్రీ.

ఏనాడూ బడి మొఖం చూడని సామాన్యుడు ఇవాళ అందరి బాధలు తీర్చేందుకు పాట ఆయుధాన్ని భుజానికెత్తుకొని ధైర్యంగా కైతల కవాతు చేస్తున్నాడు. ప్రజలను పందిరిగా చేసుకొని, పాటను పరాకాష్టగా నిలబెట్టడం కోసం తపిస్తున్నాడు. బహుశా పోతన పుట్టిన నేలమీద పుట్టినందున కావచ్చు అందెశ్రీ 'రాజ్యాలకు, రాజులకు, రాజ్య ప్రాకారాలకు పాటను తాకట్టు పెట్టనని' శపథం తీసుకున్నాడు. నేటి పాటల పరాయీకరణ యుగంలో అందెశ్రీ ప్రజలకు తప్ప దేనికీ, ఎవరికీ తలవంచనని ప్రకటించడం అత్యంత సాహసమే కాదు! సమరపు ధైర్యం కూడా.

ప్రకృతి పాఠశాలలో పాటను దిద్దుకున్న సహజకవి అందెశ్రీ పరిసరాల్లోని పరిణామాలకు పాటగా పరిఢవిల్లిన ప్రజాకవి ఆయన. పసితనం నుంచే పశువుల కాపరిగా పనిచేసినా, రోజువారీ కూలీగా, తాపీ మేస్త్రీగా శ్రమించినా మనసు మాత్రం పదాల చుట్టూ పరిభ్రమించేది. ఊహ తెలియని వయసులో తల్లిదండ్రుల ప్రేమకు దూరమై అనాథైన ఆయనకు పాట తొలి ఊరటనిచ్చింది. ఏ బడిలో చదువుకోకపోయినా లోకమనే విశ్వవిద్యాలయంలో గాఢమైన తాత్విక విషయాలను అవగాహన చేసుకున్నారు. తొలిదశలో శృంగేరి మఠ పీఠాచార్యులు స్వామి శంకర్ మహరాజ్ ఆశీస్సులతో జీవనోత్సాహాన్ని నింపుకొన్నారు. ఆచార్య బిరుదురాజు రామరాజు ప్రేమాభిమానాలు పొంది ఆయన మార్గదర్శకత్వంలో సాహిత్య సృజనకు పాదులు తవ్వుకున్నారు.

వరంగల్ జిల్లాలో పుట్టిన అందెశ్రీ పాట మాత్రం నిజామాబాద్ లో ఉండగా పురుడుపోసుకుంది. కొత్తపాట కోసం తపన. నిరంతరం వెదుకులాట. ఆ కాలంలోనే ఉద్యమాలతో చుట్టరికం కలిసింది.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

పొద్దంతా మేస్త్రీపని. రాత్రంతా సభలు, సమావేశాల్లో పాటలు వినే పని. తొమ్మిదేళ్ళు ఆవిశ్రాంతంగా పని.. పని... ఉద్యమాలు నాలాంటి కష్టజీవుల కోసమే కదా. అందులో పనే. అక్కడా లెక్కలేనంత పనే. పనిచేయని వాళ్ళు అక్కడ అదలిస్తారు.

బెత్తం పట్టుకున్నట్లు కనబడింది వాళ్ళ స్వభావం నాకు అంటాడు. ఈ సమయంలోనే నన్నయ నుండి గద్దర్ వరకు సాహిత్య అన్వేషణ ఆరంభించాడు. యెల్లండ కేంద్రంగా ఒక జన సంఘం వచ్చింది. ఇది వాళ్ళ ఊరికి రెండు మైళ్ళ దూరంలో ఉన్న బైరాన్పల్లినాటి తెలంగాణా రైతాంగ పోరాట కాలంనాటి సంఘం కాదు. ఇది కొత్త పాటల జాతర. కాముని పున్నమినాడు ఊరి అడుగుభాగాన పదిమందితో కలిసి పాడినపాట. 'ఊరు మనదిరో) వాడ మనదిరో/దొర ఏందిరో/దొరతనం ఏందిరో' పాట పాటకాదు. అది ఊరిలోని తొంబై శాతం ప్రజల మనోద్వేగ సామూహిక నినాదం. బతుకు అతని ముందు జలపాతాన్ని నిలిపింది. దాన్ని దాటి ప్రయాణించాలి. పాట రాస్తే కొత్తగా ఉండాలి.

పల్లవితో అంటుకునే అగ్ని కావాలి. అంతిమ చరణం శ్రోతల్లో బడబాగ్ని పుట్టించాలి. ఆనాటి కవిత్వయుగంలో కనిపించేవన్నీ కొండ కోనలపై మెరిసే మరఫిరంగులే. అలాంటి కవుల కన్నా భిన్నంగా రాయడం ఎలా? మేస్త్రీగా ఉన్నప్పుడు చదువుకున్న విజ్ఞులు నేస్తాలయ్యారు. ఎన్నటికీ మరువరాని పెద్దలెందరో ఉన్నారు. అందరూ అతని కవిత్వ ఇంద్రధనువుకి ఏడురంగులు అద్దారు. ముఖ్యంగా తెలుగు విశ్వవిద్యాలయం విద్యార్థులు అలసి సొలసివస్తే తాము తినే అన్నాన్ని పెట్టారు. తాము తాగే నీళ్ళిచ్చారు. పడుకునే ఇరుకు మంచంపై కాస్తంత చోటిచ్చారు. అపుడు ఆకలి తీరింది కాబట్టే పాటలపై దృష్టి మరలింది. 'పాటలపూదేట'లో గేయాలు, 'అందెల సందడిల'లో వచన కవిత్వం ఉంది. అయినా అతనిలో అసంతృప్తి. అప్పుడు ఆలోచనలు రేపిన కలాలు ఉన్నాయి.

ప్రోత్సాహం నింపిన నేస్తాలు ఉన్నారు. అభయహస్తం ఇచ్చినవారు, పాటల జనజాతరలు ఎన్నెన్నో దాగి ఉన్నాయి. తెలుగు విశ్వవిద్యాలయం అచార్యుల సహవాసంతో పాట కోసం పరిశోధన చేపట్టాడు. పరిశోధించి పాటని సిద్ధాంతవ్యాసం చేశాడు. పాట, పరిశోధన పని కలిపి తాత్విక చింతనగా మార్చాడు. జనహిత మార్గంలో పాటల్ని తన వంతు కార్యకర్తలుగా చేశాడు. వందల కొద్దీ పాటలు రాయాలని కాదు. ఒక చరణం వేలాది ప్రజల చిరునామా కావాలన్నదే అతని ధ్యేయం,

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

తాను జన్మించిన నేల, తన ప్రజలు, తన సాహిత్య కళారంగంపట్ల తనదైన బాధ్యత ఉందని నమ్మే విలక్షణ కవి అందెశ్రీ. అనువాదం చేస్తే ఆదికవి అనవచ్చు. కాని అనుకరణ చేసే ఏలాంటి కవినైనా ప్రజలు తిరస్కరిస్తారు అంటాడు. జానపదాలను తక్కువగా చూసి అది తప్పని తెలుసుకున్నాడు. ఆ ప్రజల పాటలే తన పాటలకింత ఔన్నత్యం కలిగించాయని అంటాడు.

పసుల కాసే పిల్లగాడికి ఏ భీమ్ సేన్ జోషికి, మంగళం పల్లికి, ఎమ్మెస్ సుబ్బలక్ష్మికి దక్కని దత్తపీఠం, గౌరవం, స్వర్ణకంకణం, లక్ష రూపాయల సత్కారం అందెశ్రీకి దక్కిందంటే ప్రజల పాటలకున్న శక్తి అని ఆయన అభిప్రాయపడతాడు. మార్గనుండి లలిత, దేశీ నుండి జనం బాణీల్లోకి చేసిన యాత్రలో అతను ఆస్తికుడూ కాదు నాస్తికుడూ కాదు. అతని పాటలు ఏవ ఇలాంటి ఏ భావజాలాన్ని సమర్థించవు. నిజానికి నాకు దైవం మీద నమ్మకం కన్నా ప్రకృతిమీద గౌరవం అధికం. కనుపించని దైవభావన కన్నా ముందున్న మట్టిమానవుల సాహిత్యానికీ, వారి మాండలిక భాషకు - వీటికి మూలమైన పల్లెకే వినమ్రంగా దండం పెడతా నంటాడు.

- **'ఈ లోకం నీ ఇల్లు జనమంతా నా వాళ్ళు'** అని ప్రకటించిన అంది శ్రీ.

ఇలాంటి మచ్చు తునకలను చూసే కాటోలు **'ఇక్కడి మనుషులు మనుషులుగానే జీవిస్తున్నారు'** అంటాడు ప్రసిద్ధ చరిత్రకారుడు జయధీర్ తిరుమలరావు. ప్రతి ఇంటిలో పటంగట్టి గోడలకు తగిలించాల్సిన ఎన్నో పాటలు రాశాడు అందెశ్రీ. **'కొమ్మ చెక్కితె బొమ్మరా, కొలిసి మొక్కితే అమ్మరా'** అని మానవజాతి తొలి జీవన గమనాన్ని వివరిస్తాడు. జానపదుల జీవిక, గ్రామ దేవతల భూమికను చిత్రికపడతాడు. ప్రపంచీకరణ యుగంలో మాయమైపోతున్న మనిషిని వెతుకుతాడు. భక్తి పేరుతో జరుగుతున్న వ్యాపారాన్ని, ఆధ్యాత్మికత పేరుతో చేస్తున్న మతోన్మాద దుర్మార్గాలను ఖండిస్తాడు.

ఆత్మవిమర్శకు పురిగొల్పే పాట.

సహజకవి అందెశ్రీ. మట్టి వాసనలో నుంచి అక్షరాలను పుట్టించిన ప్రజా కవి ఆయన. మాయమైపోతున్నడమ్మా.. పాటతో మనసున్న మనుషుల కోసం వెతికాడు. మనుషులతో

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

కిక్కిరిసిపోయిన ఈ ప్రపంచంలో ఒకే ఒక్క మంచి మనిషి కోసం ఎంతగానో తపించిపోయాడు. మనిషిలోని మానవత్వం కోసం ఆవేదనతో మాయమైపోతున్నడమ్మా పాట రాశాడు అందెశ్రీ.



అందెశ్రీ

పల్లవి: మాయమైపోతున్నడమ్మా

మనిషన్నవాడు ఓ….ఓ….ఓ….

మచ్చుకైనా లేడు చూడూ

మానవత్వం వున్నవాడూ

నూటికో కోటికో ఒక్కడే ఒక్కడు

యాడవున్నాడో కాని కంటికీ కనరాడు !! మాయమై !!

చరణం: నిలువెత్తుస్వార్ధము నీడలాగొస్తుంటే

చెడిపోకఏమైతడమ్మా

ఆత్మీయ బంధాల ప్రేమ సంబంధాల

దిగజారు తున్నడోయమ్మా

అవినీతి పెను ఆశ అంధకారములోన

చిక్కిపోయి రోజు శిధిలమౌతున్నాడు !! మాయమై !!

చరణం: కుక్కనక్కల దైవరూపాలుగా కొలిసి

పంది నందిని జూస్తే పడి మొక్కుతుంటాడు

చీమలకు చక్కెర పాములకు పాలోసీ

జీవకారుణ్యమే జీవితము అంటాడు

తోడబుట్టిన వాళ్ల ఊరవతలికి నెట్టి

కులమంటు ఇల మీద కలహాల గిరిగీసి !! మాయమై !!

చరణం: అధ్యాత్మికత కున్న అర్ధమె తెలియక

అంధుడై పోతున్నడమ్మా

హిందు ముస్లిం క్రీస్తు సిక్కుపార్శీ నంటూ

తనను తా మరిచేనోయమ్మా

మతము లోకహితము అన్న మాటా మరిచి

మత ఘర్షణల మధ్య మనిషి కనుమరుగౌతు !! మాయమై !!

చరణం: ఇరవై ఐదు పైసల గరు వత్తులు గాల్చి

అరవై ఐదు కోట్ల వరములడుగూతాడు

దైవాల పేరుతో చందాలకై దంద

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

భక్తి ముసుగూ తొడిగి భలె ఫోజు బెడతాడు

ముక్తి పేరా నరుడు రక్తిలో రాజయ్యి

రాకాసి రూపాన రంజిల్లుతున్నాడు !! మాయమై !!

చరణం: అవసరాలకు మనిషి సృష్టించిన రూపాయి

చుట్టూ దిరుగూతున్నడమ్మా

రూపాయి కొరకు ఏ పాపానికైతేమి

ఒడిగట్టే నదిగో చూడమ్మా

కోటి విద్యలు కూటి కోసమన్నది బోయి

కోట్లకూ పడుగెత్తా కోరికలు చెలరేగి !! మాయమై !!

చరణం: కండ్ల పొరలగమ్మి కామముతో ఊరేగి

వెకిలి చేష్టల తోటి వేధిస్తు వున్నాడు

కన్నవాళ్లకు రోజు కన్నీల్లె మిగిలించి

కౌగిలే స్వర్గమని కలలు గంటున్నాడు

చీకటైతె చాలు చిత్తుగా తాగేసి

వావి వరుసలు కాస్త మరిచి పోతూ నరుడు !! మాయమై !!

చరణం: పార్టీ సిద్ధాంతాల పరగణాలా

గొడవలోన పడి చస్తున్నడమ్మా

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

ఆధి పత్యపు పోరు అలజడె చిరునామ

అంటు జైకొడుతున్నడమ్మా

రాజకీయాలల్లో రాటు దేలి తుదకు

మానవతా విలువల్ని మంట గలుపుకుంట !! మాయమై !!

చరణం: ఇనుప రెక్కల డేగ విసిరినా పంజాకు

కోడిపిల్లై చిక్కికొట్టు కుంటున్నాడు

ఉట్టికి స్వర్గానికంద కుండగ తుదకు

అస్తి పంజరమయ్యి అగుపించనున్నాడు

కదిలె విశ్వం తనా కనుసన్నలో నడువా

అందెశ్రీ రచించిన ఈ పాట లో నేటి సమాజంలో మానవత్వం ఎలా క్షీణిస్తున్నదో కవి గాఢంగా వ్యక్తపరుస్తారు. "మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు" అనే పల్లవిలోనే అసలు భావం స్పష్టమవుతుంది.మనిషిలోని మానవత్వం కనుమరుగవుతూ, నిజమైన మనిషి అరుదైపోతున్నాడని కవి బాధపడుతున్నారు.

కవి సమాజంలోని అనేక లోపాలను ఈ పాట లో చూపించారు. స్వార్థం పెరిగిపోవడం వల్ల ఆత్మీయ బంధాలు, ప్రేమ సంబంధాలు క్రమంగా దిగజారుతున్నాయి. అవినీతి, అధిక ఆశలు మనిషిని అంధకారంలోకి నెట్టివేస్తున్నాయి. జీవకారుణ్యం గురించి మాట్లాడే మనిషే తన సొంత వారిని దూరం చేసుకుంటూ, కుల, మత భేదాలతో విభజనలను పెంచుతున్నాడు.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

మతాల అసలు ఉద్దేశాన్ని మరచి, హిందూ–ముస్లిం–క్రైస్తవ–సిక్కు అనే భేదాలతో ఘర్షణలు సృష్టిస్తూ మనిషి తన నిజ స్వరూపాన్ని కోల్పోతున్నాడు. దైవ భక్తి పేరుతో మోసాలు, ఆడంబరాలు పెరిగి, భక్తి కూడా ఒక నాటకంగా మారుతోంది. డబ్బు కోసం ఏ పాపానికైనా ఒడిగట్టే స్థితికి మనిషి దిగజారిపోయాడు.

అలాగే, కామం, మద్యం, చెడు అలవాట్లు మనిషిని మరింత పతనానికి నెట్టివేస్తున్నాయి. రాజకీయ విభేదాలు, అధికారం కోసం పోరాటాలు మానవతా విలువలను నాశనం చేస్తున్నాయి. చివరకు, ఈ స్వార్థ జీవనంలో మనిషి తన జీవిత లక్ష్యాన్ని మరిచి, శూన్యంగా మారిపోతున్నాడని కవి హెచ్చరిస్తారు.

మొత్తానికి, ఈ పాట మనిషి తనలోని మానవత్వాన్ని కోల్పోతూ ఎలా పతనమవుతున్నాడో చూపిస్తూ, మానవ విలువలను కాపాడుకోవాలని బలమైన సందేశాన్ని ఇస్తుంది.

అందెశ్రీకి గుర్తింపు తెచ్చిన మొట్టమొదటి పాట తెలంగాణ పల్లెల్లో ఎంతో ప్రాచుర్యం పొందిన తాగుబోతు పాట - "**మాయమైపోతున్నడమ్మ... మనిషన్నవాడు**'. ఆయన మొదటిసారి స్టేజిపై పాడింది కూడా ఈ పాటనే.

అందెశ్రీ తన కవిత్వం, పాటలు ఆలపించేటప్పుడు ఒక ప్రత్యేకమైన మ్యానరిజం ఉంటుంది ప్రదర్శిస్తారు. కళ్ళు మూసుకుని, తల ఊపుతూ, గంభీరంగా పాడే ఆయన శైలి, తెలుగు ప్రజలకు సుపరిచితం.

అందెశ్రీ అశు కవిత్వంలో మానవత్వం - పరిశీలన:

- **మానవీయ కోణం (Humanitarian Perspective):** అందెశ్రీ కవిత్వం సామాన్యుడి జీవితాన్ని అక్షరాలుగా మార్చింది. పశువుల కాపరిగా, రోజువారీ కూలీగా, తాపీ మేస్త్రీగా తన జీవితంలో ఎదుర్కొన్న కష్టాలను పాటలుగా మలిచారు. ఈ అనుభవాలే ఆయన కవిత్వంలో మానవత్వాన్ని, సామాజిక స్పృహను పెంపొందించాయి.

- **ప్రకృతితో మమేకం - మానవ సంబంధాలు:** ప్రకృతిని ఆరాధిస్తూనే, ప్రకృతిలోని నిశ్శబ్దాన్ని, చైతన్యాన్ని మానవ సంబంధాలకు అన్వయించారు. మట్టి, మనిషి, మానవత్వం ఆయన సాహిత్య త్రివేణి.

- **సామాజిక స్పృహ & ఉద్యమ చైతన్యం:** అశు కవిత్వంలో భాగంగా, ఆయన తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చే పాటలను రాశారు. ఆ పాటలలో మానవ హక్కులు, పీడిత ప్రజల ఆవేదన, సమానత్వం వంటి మానవీయ అంశాలు ప్రధానంగా కనిపించేవి.

- **అణగారిన వర్గాల కోసం గళం:** అనాధగా పెరిగిన ఆయన, సమాజంలోని నిరుపేదల, దళితుల, కూలీల కష్టాలను తన రచనల ద్వారా కళ్లకు కట్టారు. వారి ఆత్మగౌరవం కోసం, మానవతా హక్కుల కోసం తన కవిత్వాన్ని ఒక ఆయుధంగా వాడారు.

- **శ్రమజీవుల పట్ల గౌరవం:** స్వతహాగా తాపీ మేస్త్రీగా, రోజువారీ కూలీగా పనిచేసిన అనుభవం ఉండటంతో, కష్టపడే మనిషి పట్ల అపారమైన గౌరవం, వారి శ్రమలో ఉన్న దైవత్వాన్ని ఆయన తన కవితల ద్వారా ఆవిష్కరించారు.

- **ప్రేమ మరియు కరుణ:** మనిషికి ఉండాల్సిన ముఖ్య లక్షణం కరుణ అని నమ్మే కవి ఆయన. కరుడుగట్టిన హృదయాలను కూడా కరిగించే శక్తి పాటలకు, కవిత్వానికి ఉందని ఆయన నిరూపించారు

- **సాహిత్యానికి నిబద్ధత**: ఎలాంటి అధికారిక విద్యాభ్యాసం లేకపోయినా, ప్రకృతి పాఠశాలలో నేర్చుకున్న జ్ఞానంతో అశువుగా పాటలు అల్లడం ఆయన ప్రత్యేకత. ఆయన సాహిత్యం నిరాడంబరంగా, సామాన్యుడికి అర్థమయ్యేలా, మానవీయ విలువల గురించి మాట్లాడేది.

సారాంశం

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

అందెశ్రీ కవిత్వం పుస్తకాల్లోంచి పుట్టింది కాదు, బతుకులోంచి పుట్టింది. అందుకే ఆయన అశు కవిత్వంలో ప్రతి పదం మానవత్వంతో పరిమళిస్తుంది. అందెశ్రీ అశు కవిత్వంలో మానవత్వం అనేది కేవలం భావన కాదు, అది ఒక జీవన విధానం. మట్టి మనిషిగా, ప్రకృతి ప్రేమికుడిగా, ప్రజాకవిగా ఆయన తన కవిత్వంలో మానవత్వాన్ని, సామాజిక చైతన్యాన్ని, అక్షరబద్ధం చేశారు. నేడు ఆధునిక యుగంలో మానవ సంబంధాలన్నీ మనీ సంబందాలుగా మారిపోయాయి. ప్రజా కవి అందెశ్రీ గారు "తన అశుకవిత్వ సాహిత్యంలో 'మాయమై పోతున్నడమ్మా మనిషన్న వాడు' లో కళ్లకు కట్టినట్లు వివరించాడు. పల్లెల్లో ఎంతో ప్రాచుర్యము పొందిన పాట ఇది. ఈ పాటలో సమాజంలో తాను ప్రత్యక్షంగా చూసి, ఆదాయ అసమానతలను, మానవ సంబందాలలో స్వార్థాన్ని, మోసాలను, అవినీతిని పాట రూపంలో కవిత ధారగా, ఉన్నది ఉన్నట్లు, నిర్భయంగా, నిర్మొహమాటంగా ప్రపంచీకరణలో మాయమై పోతున్న మనిషిని వెతుకుతున్న లోకకవి అందె శ్రీ గారు."మానవ మెదడు కోరికల పుట్ట". ఒక కోరిక తీరిన వెంటనే మరో కోరిక కోరుతాడు. అందుకే ఈ పాటలో ఇరవైదుపైసలు అగరవత్తులు వెలిగించి, కోట్ల వరాలు కోరుతారని, కోటి విద్యల కోట్లాటలల్లో పడి కోట్లకు పరిగెత్తే కోరికలుగా మారాయని తన సాహిత్యం ద్వారా కలియుగపు మనిషి ఉనికిని చక్కగా వివరించారు. **మాయమై పోతున్నడమ్మ మనిషన్న వాడు**" అనే అందెశ్రీ అశు కవిత్వం నేటి సమాజానికి అద్దంలా పనిచేస్తుంది. ఈ పాదంలో కవి ఒక గంభీరమైన వాస్తవాన్ని వ్యక్తం చేస్తున్నారు .మనిషి తన అసలు స్వభావమైన మానవత్వాన్ని కోల్పోతూ ఉన్నాడని. ఆధునిక జీవన విధానంలో మనుషులు భౌతిక సౌఖ్యాల కోసం పరితపిస్తూ, తమలోని దయ, కరుణ, సహానుభూతి వంటి విలువలను మరచిపోతున్నారు.ఈ పాట మనకు మనల్ని మనం ప్రశ్నించుకునేలా చేస్తుంది: "మనలో ఇంకా మానవత్వం ఉందా?" అనే ఆత్మపరిశీలనకు ప్రేరేపిస్తుంది. సమాజంలో పెరుగుతున్న స్వార్థం, అసహనం, అన్యాయం వంటి సమస్యల మధ్య మనిషి తన అసలు విలువలను కోల్పోతున్నాడని కవి బాధతో తెలియజేస్తున్నారు.అందువల్ల, మానవత్వం కాపాడుకోవడం ప్రతి మనిషి ప్రధాన బాధ్యతగా మారింది. ప్రేమ, పరస్పర గౌరవం, సహాయ సహకారాలు వంటి విలువలను మన జీవితంలో అమలు చేయడం ద్వారా మాత్రమే

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

మనిషి నిజమైన "మనిషన్న వాడు"గా నిలుస్తాడు. అందెశ్రీ కవిత్వం మనలో ఆలోచన రేకెత్తించి, సమాజంలో మంచి మార్పుకు మార్గదర్శకంగా నిలుస్తుంది

ఉపయుక్త గ్రంథాలు

1. **ఈనాడు దిన పత్రిక వ్యాసాలు**
2. **దిశ దిన పత్రిక వ్యాసాలు**
3. **విమల సాహితి ఫేస్ బుక్**
4. **డాక్టర్ . యస్ . రఘు   ఈనాడు దిన పత్రిక ఎడిటోరియల్ వ్యాసం**
5. **వెలుగు దిన పత్రిక వ్యాసాలు**
6. https://andhrapradesh.thefederal.com/states/andhra-pradesh/telangana-poet-andesri-died-215446
7. https://www.telangana.gov.in/wp-content/uploads/2024/10/Telangana-State-Song.pdf